www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 90 | బుధవారం 8, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్

పేజీ 2లో

## మార్చిలోగా మెట్రో డీపీఆర్‌లు సిద్ధం చేయాలి

### మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లపై సీఎం సమీక్ష



ఫ్యూచర్ సిటీ, అక్షిత ప్రతినిధి :

**సమీర్‌పేట, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సవివరమైన ప్రణాళికలను (డిపిఆర్) మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందిఏప్రిల్ నెలాఖరు లోగా టెండర్లు ఆహ్వానించాలని సీఎం సూచించారు.**

హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణం, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్ శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్ మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సమీర్‌పేట, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అక్కడ అధునాతన సౌకర్యాలు, భవిష్యత్తు అవసరాలతో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అదేశించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని అలైన్‌మెంట్ రూపకల్పన చేసేటప్పుడు సమగ్ర క్షేత్రస్థాయి విశ్లేషణ చేయాలని అన్నారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు



ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది.

వివరాలు 2లో.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్



ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది.

వివరాలు 2లో.

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు



- బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు
- ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం
- హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు
- ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

వివరాలు 2లో..

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

- తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు
- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి



బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూ కలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

హామీల అమలుకు వంద కొర్రీలు



వార్త 2లో



## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

వార్త 2లో

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి

### ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.



## గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాదాపూర్‌లోని గ్రీన్‌కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నది. మంగళవారం ఉదయం నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గ్రీన్‌కో అనుబంధ సంస్థ ఏస్ నెక్ట్స్ జెన్ కంపెనీ కార్యాలయాల్లోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. రూ. 41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో అధికారులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం, గన్నవరంలోని ఏస్ నెక్ట్స్ జెన్ కార్యాలయాలల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## యూత్ కాంగ్రెస్ దాడి దుర్మార్గం

### తీరుమార్చుకోకుంటే పరిస్థితులు తీవ్రం

### హెచ్చరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుర్మార్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ.. తీరు మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు. పోలీసులను వెంట తీసుకొచ్చి భాజపా కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసులు ఇలా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని హైదరాబాద్ సీపీని ప్రశ్నించారు. భాజపా తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రోడ్లమీద తిరగలేరని హెచ్చరించారు. రోజు రోజుకూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీ.. నిరాశతో భౌతిక దాడులకు దిగడాన్ని ప్రజలు క్షమించరన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వార్త 6లో

# కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

### 16న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట కేటీఆర్ మంగళవారంహాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది కోర్టు. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# సుప్రీం కోర్టును ఆశ్రయించిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మంగళవారం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ సర్కార్.. కేటీఆర్ కంటే ముందుగానే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# కాంగ్రెస్ అంటేనే కన్నింగ్

### హామీల అమలుకు వంద కొర్రీలు

### మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో అర్ధ గ్యారెంటీ అమలు, మిగతా గ్యారెంటీలకు అరవై షరతులు అని ఎద్దేవా చేశారు. అబద్ధాల కాంగ్రెస్‌లో అన్ని అరకొర గ్యారంటీలు, అర్ధ సత్యాలే అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అమలవుతున్నది ఒకే ఒక్క గ్యారంటీ.. అది మోసం అంటూ ఫైరయ్యారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహానికి సంబంధించిన నిరసన సెగ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయానికి తాకిందని చెప్పారు. రైతు డిక్లరేషన్‌ను ఎలా అమలుచేస్తున్నారో వివరించేందుకు తెలంగాణకు ఎందుకు రావడం లేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రైతు భరోసాపై తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం గేటుకు గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సందర్భంగా రైతు భరోసాగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఇప్పుడు దానిపై కాంగ్రెస్ యూ టర్న్ తీసుకున్నదని పేర్కొన్నారు. 2024లో రైతులకు పెట్టుబడి సాయంగా విడుదల చేసింది గుండు సున్నానే అంటూ రాశారు. ఎకరాకు రూ.12 వేలు ఇస్తామంటూ రూ.15 వేలపై సీఎం రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారని పోస్టర్లలో తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అంటేనే కన్నింగ్ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# 95కు చేరిన భూకంప మృతులు

### భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్లు లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించి ందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

# కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

### నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

# ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

### 10న నోటిఫికేషన్ విడుదల

### 17 వరకు నామినేషన్ల స్వీకరణ

### 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ

### మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు

### ఫిబ్రవరి 5న పోలింగ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

### బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

### ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం

### హైదరాబాద్ బ్రాండ్ కోసం కేటీఆర్ కష్టపడ్డారు

### ఈ– ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం

### మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా–ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటేన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్ని కూడా ఫార్ములా–ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా–ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్ధరహితం' అని హరీశ్ రావు అన్నారు. న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ–రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

### తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

### ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి.

కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు అన్ని వర్గాల పేదలకు అందేలా చూడాలి

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

మంగళవారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులతో ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ ,అర్హుల ఎంపిక కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



పథకం అమలు చేయాలని కోరారు.పేదవారికి ప్రాధాన్యత ఇయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా



ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సంగెం జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ ఈశ్వర్ సహకారంతో సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో పనికి రాని కాగితాలతో రూపొందించిన ప్రచార సామాగ్రిని పోలీస్ కమిషనర్ సీపీ కార్యాలయంలో పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులు ప్రయత్నం అభినందనీయమని, పాఠశాల స్థాయి నుండి మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధురీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

## రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే బిజెపి నుంచి సస్పెండ్ చేయాలని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీ ప్రీయాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఆయన వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చన్నారు. నాడు ఇందిరాగాంధి ,రాజీవ్ గాంధీ ,హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఐనవోలు మండల పరిధిలోని పున్నేలు క్రాస్ వద్ద ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సిఎం, భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి ఎకరానికి 12 వేల రూపాయలు కౌలు రైతుకు కూడా 12 వేల రూపాయలు ప్రకటించినందుకు, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసినందుకు, రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు చేసినందుకుగాను మంగళవారం వారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో పాలాభిషేకం చేసి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుఈ కార్యక్రమంలో ఐనవోలు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరితగతిన నిర్ణీత గడువులో నిబంధనల ప్రకారం పూర్తి చేయాలి

## అధికారులు ప్రజా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కి. స్మార్ట్ సిటీ నిధుల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు భద్రఖాళీ బండ్ వడ్డేపల్లి బండ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం లో గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పై అధికారులు ప్రజా ప్రతినిదులతో సమీక్షించారు.ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానజీ వాకడే,మేయర్ సుధారాణి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడా ఛైర్మెన్ వెంకట్ రాంరెడ్డి,అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్డీవో రాథోడ్ రమేష్,మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,ట్రాఫిక్ ఏసీపీ ,భాను కిరణ్, ఈ ఈ భీం రావు,ఇరిగేషన్ సీతారాం నాయక్,ఆర్ అండ్ బి సురేష్ బాబు,నోడల్ అధికారి రాజేందర్,తహసీల్దార్లు భావ్ సింగ్,శ్రీపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి,టౌన్ ప్లానింగ్,స్మార్ట్ సిటీ,విద్యుత్తు శాఖ,గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌లు, హెల్పర్‌ల వేతనాలు పెంచాలి

## రెండవ రోజు సమ్మెలో హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ లు

## నిలిచిపోయిన హెచ్ పి పెట్రోల్, డీజిల్ రవాణా

**సూర్యాపేట రూరల్ అక్షిత న్యూస్**



హెపిసిఎల్ ఇమాంపేట వద్ద పనిచేసే ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ లు, హెల్పర్ ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లు, హెల్పర్ లు చేస్తున్న సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. కార్మికులు హెచ్ పిసిఎల్ వద్ద సమ్మెకు దిగడంతో పెట్రోల్, డీజిల్ రవాణా నిలిచిపోయింది. ఈ సమ్మెలో ఎఐటియుసి అనుబంధ సంస్థ హెపిసిఎల్ ఆయిల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండిబాబా, ప్రధాన కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ లు మాట్లాడుతూ ఆయిల్ ట్యాంకర్ ల డ్రైవర్ లకు రోజుకు 1000/- మరియు హెల్పర్ లకు రోజుకు 700/- వేతనం ఇవ్వాలని తాము యాజమాన్యాన్ని కోరితే అందుకు ఒప్పుకోలేదని, హెపిసిఎల్ అధికారులు ఆయిల్ ట్యాంకర్ ల యజమానులు కలిసి కార్మికులను దెబ్బతీసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యూనియన్ లో పనిచేసే కార్మికులను తొలగిస్తామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. తాము రెండున్నర సంవత్సరాల తరువాత వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తే ట్యాంకర్ ల యజమానులు అంగీకరించక పోవడం వలన తాము సమ్మె చేస్తున్నామని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు పెరిగి కార్మికులు ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. తమ డిమాండ్ లు నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి పిడమర్తి నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, గౌరవ అధ్యక్షులు రాచకొండ సాయిబాబా, రాములు, నగేష్, లింగయ్య, ఉపేందర్, సైదులు, వెంకన్న, హలీం, బాబు, శివరాజు, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే... హత్య!

## జర్నలిస్ట్ హత్య అమానుషం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నిజాయితీ గల పాత్రికేయుడిని అతి కిరాతకంగా హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ మట్టిమనిషి వెనేపల్లి పాండురంగారావు కోరారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ సినిమాలు జీవితాలను. జీవితాలు సినిమాలను ప్రభావితం చేస్తున్నాయేమో కాని మనం మాత్రం మొద్దుబారి పోతున్నామన్నారు. సున్నితత్వం కోల్పోతున్నామన్నారు.స్పందనలు మర్చిపోయామన్నారు. గుండె కింద తడి ఇంకి పోయిందని ఏమి పట్టనితనమన్నారు. మన దాకా వచ్చినా కదల లేని జడత్వంపాలకులేమో, అనేక ప్రలోభాలు, పనికిమాలిన విషయాలు మన ముందుకు నెట్టి మనలో మనం కొట్టుకు చస్తుంటే, మొలకెత్తే ప్రతి ప్రశ్న ను నరుక్కుంటు తమకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు, పాలకుల రంగులు మారుతున్నాయన్నారు. కాని రక్త దాహం మాత్రం తీరడం లేదన్నారు.అవినీతి, అక్రమాలు, అన్యాయాలు ఎదురించిన పాత్రికేయులు, న్యాయవాదులు, ప్రజాసంఘాలవారిని అధికారులను అతి కిరా తకంగా చంపడం పదేళ్లలో బాగా పెరిగి పోయిందన్నారు. వీటన్నింటికి పరాకాష్ట చత్తీస్ ఘడ్ లో యువ విలేఖరిని అతికిరాతకంగా హత్య చేయడందారుణమన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న అరాచకాలు, విధ్వంసంలో భాగమేనన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ కోసం నిజాయితీగా పని చే సేవాళ్ళను కాపాడుకోవాలన్నారు. ఇలాంటి దుర్మాగాలను అరికట్టాలన్నారు. న్యాయస్థానాలు శీఘ్రంగా స్పందించి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి పాలకులను ఓడించాలని కోరారు.

## హంతకులను కఠినంగా శిక్షించాలి..జర్నలిస్టులు

హంతకులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పాత్రికేయులు రంగా శ్రీనివాస్, కె.నాగయ్య, ప్రభ వెంకన్న, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, అన్నెబోయిన మట్టయ్య, పైలం వెంకటయ్య, చిట్యాల శ్రీనివాస్, ఖాజా హమీదుద్దీన్, ఎండీ అస్లం, ఎస్కే.అయూబ్, మందా సైదులు, నాజిం, నాగాచారి, జంగా లక్ష్మణ్, జి.మహేష్, జయరాజు, రామకృష్ణ, బాలాజీ, వి.మహేష్, లక్ష్మినారాయణలు కోరారు. హత్యను ఖండిస్తూ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బోడ సునీల్ కు సావిత్రి పూలే ఎక్సలెన్స్ అవార్డు



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండలం అడ్లూర్ గ్రామానికి చెందిన ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ ఆడిటోరియం లో సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న, అనిత లు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, ఫిల్మ్ ఛాంబర్ ఛైర్మెన్ ప్రతాని రామకృష్ణ చేతుల మీదుగా బోడ సునీల్ అవార్డు అందుకున్నారు. సామజిక ఉద్యమాలు, సమాజ సేవ, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన%శీ%దులకు ఈ అవార్డు దక్కిందని సునిల్ తెలిపారు.ఈ సందర్భంగా దైద వెంకన్నలకు సునీల్ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ను అందుకున్న బోడ సునీల్ ను పలువురు అభినందించారు.

# అద్దంకి సేవలు చిరస్మరణీయం


## అద్దంకికి ఘన నివాళులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సీనియర్ పాత్రికేయులు కీ.శే అద్దంకి నాగేశ్వరరావు పదో వర్థంతి మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి న్షిళులర్పించారు. ఆయన పత్రిక రంగంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐఎంఎ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని సామాజికవేత్త డాక్టర్ జె.రాజు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, వాడపల్లి రమేష్, అన్వేషి పత్రిక ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య, పైలం పత్రిక ఎడిటర్ పైలం వెంకటయ్య, ప్రజాలహరి పత్రిక ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ శర్మ, కె.ఉమామహేశ్వర్ రెడ్డి, ఎలుగుబల్లి వెంకట్, బొంగరాల మట్టయ్య, రంగా శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# జంగిటి కృపవరం సహకారంతో దుప్పట్ల పంపిణీ




**చేర్యాల జనవరి 7 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ఇమ్మానియేల్ గాస్పల్ మందిరం లో మంగళవారం మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ స్టేట్ కోఆర్డినేటర్ జంగిటి కృపావరం ఆధ్వర్యంలో 100 మందికి దుప్పట్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాస్, కోతి పౌలు, గడిపే పీటర్, ఖాత చంద్రయ్య, కోడూరి చంద్రయ్య, కోతి బాబు, కోతి మోష, ఎర్రోళ్ల సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ స్టడీ మెటీరియల్ అందజేత..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నారు కానీ ఉదార భావంతో సేవ చేయాలనే సదుద్దేశంతో వారు సంపాదించే సంపాదనలో 5% శాతం సమాజ సేవకు ఖర్చు చేస్తే మన దేశం ,రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర నాయకులు ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ తెలుపుతూ మంగళ వారం రోజు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా మియాపూర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాల , మక్తమాబుపేటలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంపొందించుకొని , క్రమశిక్షణ ,పట్టుదలతో మా ట్రస్టు అందిస్తున్న స్టడీ మెటీరియల్ ను సద్వినియోగపరచుకున్నట్లయితే పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తారు, గొప్ప గొప్ప చదువులు చదివి భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయికి వెళ్లి సమాజానికి సేవ చేయాలంటూ విద్యార్థిని, విద్యార్థులు ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్, మాణిక్ రావు, రాజేష్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్ ,రామకృష్ణారెడ్డి ,కిరణ్, రాము, సురేష్ , మల్లేష్, ఎన్. కె. రవికాంత్ ,మన్యం ,పవన్ యాదవ్,ముఖేష్ గౌడ్, అభిషేక్, మొదలగువారు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# డాలర్ ఎందుకు బలపడుతోంది?

## సంపాదకీయం...

**డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్ల కి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడుదల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది.మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది.**




ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మారకపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టే నాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది.అమెరికాలో కన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారి తీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెరగడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూపాయి విలువ పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బ తీస్తుంది. ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విష వలయం నడుస్తూ వుంటుంది.ఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయి లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటేనయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టక పూర్వం సాధ్యపడింది.రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరుగుతూ వుంటుంది. ఇలా గత కొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగుతోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగుమతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే.మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటించాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దానిని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతికూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బైటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం. అంతే కాక డాలర్ విలువ పెరగడానికి ఒక కారణం దిగుమతుల మీద అధిక సుంకాలను విధించే విధానాన్ని ప్రకటించడమే అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ వ్యవహారం చూస్తే అంతుబట్టనట్టు కనిపిస్తోంది. దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి?స్వేచ్ఛా మార్కెట్ విశిష్టత గురించి నిత్యం వినపడే ప్రవచనాలన్నీ కేవలం మూడో ప్రపంచ దేశాల రాజకీయ నాయకుల తలల్లోకి ఎక్కించడానికేనని, అమాయక చక్రవర్తులను బుట్టలో వేయడానికేనని, నిజానికి మార్కెట్ శక్తులు ఈ ప్రవచనాలను పెద్దగా పట్టించుకోవు అని గ్రహిస్తే అసలు విషయం మనకు బోధపడుతుంది. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతుల మీద అధిక సుంకాలను విధిస్తే ఆ విధంగా దిగుమతయ్యే విదేశీ సరుకుల రేట్లు పెరుగుతాయి. అప్పుడు దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. అది అదనపు ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా నిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందువలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపార లోటు కూడా తగ్గుతుంది. ఆ విధంగా అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను, ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకోగలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరు మీద విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. దాంతో డాలర్ విలువ మరింత పెరుగుతుంది.

# ప్రణాళికతో విద్యార్థులు ఎదగాలి

### కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వేముల



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ విద్యాశాఖ , హార్ట్ ఫుల్ నెస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలోవిద్యార్థులకు రెండో రోజు "హెల్ప్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సెంట్రల్ కో-ఆర్డినేటర్ కె .శివరామ ప్రసాద్ పాల్గొని "సమయ సద్వినియోగం" అనే అంశంపై మాట్లాడారు. ప్రణాళికతో విద్యారులు ముందుకెళ్లాలని అన్నారు. ప్రతిరోజు మన మెదడులో 70వేల ఆలోచనలు వస్తాయని,మంచివి ఉంచుకొని,మిగతావి తీసివేయాలనిఅన్నారు.కొంతసేపు చదివి,కొంతసేపు సాధన చేయాలన్నారు. అలాగే ప్రతిరోజు ధ్యానంతో ఒత్తిడిని అధిగమించ వచ్చని ఆయన అన్నారు. సమూహంలో కూడా ఏకాగ్రతను కలిగి ఉన్నప్పుడు జ్ఞాపక శక్తి పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం రేపు కూడా జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి. యాదగిరి, వి .బల భీమారావు, జి.నాగరాజు, ఆర్ .రమేష్ శర్మ, యం.రత్నకుమారి,పి. రాజేష్, బి. రమేష్ బాబు,జి.వెంకన్న, పి. తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఎం.చంద్రశేఖర్, సైదులు,ఎస్. కే. ముస్తఫా, ఎస్ .కే .ఆరిఫ్, ఎన్ .రాంబాబు, కె.శాంతయ్య, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటాచారి, జ్యోతి, మమత, డి.ఎస్. రావు విద్యార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని తాసిల్దార్‌కు బిజెపి వినతిపత్రం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

కామారెడ్డి డిక్లరేషన్ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ర శ్రీనివాస్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిన్నాల వాసులు పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కుల గణన చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం



రిజర్వేషన్ కల్పించాలని, ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయించాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచ్చకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్ బీజేవైఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ బీజేవైఎం నాయకులు గోరంట్ల ప్రభాకర్ నిమ్మల అనిల్ జక్కుల సందీప్ రాసాల రాకేష్ భాస్కర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# విపంచి ఫౌండేషన్ వారి చేయూత

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

విపంచి ఫౌండేషన్ రామన్నపేట మండలం ఎల్లంకి ప్రాథమిక పాఠశాల నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల మెటీరియల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్ ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు పౌండేషన్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడంతో పాటుగా పేద విద్యార్థులకు సహకారం సహాయం అందించినవారు అవుతారని తెలియజేశారు. విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి లక్ష్మణాచారి , నకిరేకంటి సతీష్ , పాఠశాల ఉపాధ్యాయులు సోమిరెడ్డి , బిక్షమయ్య ,సువర్ణ , వెంకటయ్య , మాధవి పాల్గొన్నారు.



# హాస్టల్లో రాత్రి బస చేసిన ఉపసంచాలకులు




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం బనగండ్లపాడులో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ప్రభుత్వ ఆదేశాల మేరకు వసతి గృహంలో విద్యార్థులతో భోజనం చేసి వారికి ప్రభుత్వం నుంచి అందించిన కార్పెట్ బెడ్ షీట్ ఉలెన్ రగ్గులు స్వెటర్స్ స్పోర్ట్స్ డ్రెస్ నాలుగు జతల బట్టలు మరియు నూతన మెనూపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులతో పాటు రాత్రి వసతి గృహంలో నిద్రించారు.




ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏ ఎస్సి డిఓ కె వెంకటేశ్వరరావు వసతి గృహ సంక్షేమ అధికారి టి దసరద్ ట్యూటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## ఆట



# బీజీటీలో షమీ ఉంటే లెక్క వేరే ఉండేది

### షమీని ఆసీస్ టూర్ కు తీసుకొస్తే బాగుండేది

### బీసీసీఐపై మాజీ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం

**అక్షిత ప్రతినిధి :**

ప్లేయర్ల ఫిట్ నెస్ పై బీసీసీఐ వ్యవహార ధోరణిని మాజీ కోచ్ రవి శాస్త్రి కడిగిపారేశాడు. ముఖ్యంగా స్టార్ పేసర్ మహ్మద్ షమీ.. గాయం కారణంగా సుదీర్ఘంగా క్రికెట్ కు దూరంగా ఉండటం ఏంటని ప్రశ్నించాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఇన్నాళ్లుగా షమీతో ఏం చేస్తున్నారని అడిగాడు. నిజానికి బోర్డర్– గావస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా షమీ ఉంటే కథ వేరేగా





ఉండేదని చాలామంది అభిప్రాయ పడ్డారు. సిరీస్ సగం ముగిసిన తర్వాత షమీని పిలిపించాలని కూడా డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే బీసీసీఐ ధోరణితో ఆటగాళ్ల పునరావాసంపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయని శాస్త్రి విమర్శించాడు. ఆటగాళ్ల గాయాల అప్డేట్ పై ఇంత గోప్యం ఎందుకని, ఎప్పటికప్పుడు అప్డేట్ ఇవ్వాలని సూచించాడు. నిజానికి 2023 ప్రపంచ కప్ వన్డే ఫైనల్ తర్వాత చీలమండ గాయంతో షమీ జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఏడాది తనకు శస్త్ర చికిత్స కూడా జరిగింది. అప్పటి నుంచి షమీ కోలుకుంటూనే ఉన్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. అయితే రిహాబిలిటేషన్ ను జట్టుతో పాటే కొనసాగించి ఉంటే బాగుండేదని శాస్త్రి అభిప్రాయ పడ్డాడు. అతడిని టీమిండియాతో పాటు ఆసీస్ టూర్ కు తీసుకొచ్చి, ఎప్పటికప్పుడు మోనిటర్ చేస్తే మంచి ఫలితాలు ఉండేవని వ్యాఖ్యానించాడు. అంతర్జాతీయ ఫిజియోలతో కలిసి ఈ విషయంలో ఇంకాస్త మెరుగ్గా వర్కౌట్ చేసి ఉంటే బాగుండేదని పేర్కొన్నాడు. షమీ లేని లోటు బీజీటీలో స్పష్టంగా కనిపించిందని వ్యాఖ్యానించాడు. బుమ్రాకు తోడుగా అతనుంటే ఫలితాలు వేరేగా వచ్చేవని పేర్కొన్నాడు. ఇక షమీ లేని లోటుతో బౌలింగ్ భారం బుమ్రా, సిరాజ్ లపైనే పడింది. ఇద్దరు సిరీస్ లో చెరో 150కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశారు. ఇక ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అయితే ఒక అడుగు ముందుకేసి నాలుగో టెస్టు నుంచి షమీని ఆడిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. అప్పటికే జట్టులో బుమ్రా, సిరాజ్ ఉన్నారని వారికి తోడుగా షమీ ఆడేవాడని, రోజుకు కొన్ని ఓవర్లు చొప్పున అతడితో బౌలింగ్ వేస్తే బాగుండేదని, నితీశ్ రెడ్డి రూపంలో బ్యాకప్ పేసర్ కూడా అందుబాటులో ఉన్నాడని గుర్తు చేశాడు. ఈ సిరీస్ లో సిరాజ్ ఎంతో కష్టపడినప్పటికీ, అతనికి లక్కు కలిసి రాలేదని పేర్కొన్నాడు. అదే షమీ కూడా తోడుంటే టీమిండియాకు చాలా హెల్ప్ అయ్యుండేదని, బుమ్రా కూడా మధ్యలో గాయాల బారిన పడకుండా షమీ సలహాలు ఇచ్చేవాడని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ తప్పుడు ప్రణాళికలకు మూల్యం చెల్లించుకుంది. ఐదు టెస్టుల సిరీస్ ను 1–3తో చేజార్చుకుంది. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.




# గిల్ ను మూడు ఫార్మాట్లలో ఆడిస్తున్నారు

### గిల్ కంటే చాలామంది నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారు

### సూర్య కుమార్ కు చాన్స్ దొరికితే పాతుకుపోతాడు

### మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ మండిపాటు

**అక్షిత ప్రతినిధి :**


ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన కొంతమంది ఇండియన్ ప్లేయర్లకు చేదు అనుభవాలు మిగిల్చింది. సినియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఘోరంగా విఫలమై జట్టులో చోటును ప్రశ్నార్థకం చేసుకున్నారు. కోహ్లీ ఐదు టెస్టులు ఆడగలిగాడు కానీ, చివరి టెస్టులో రోహిత్ పై వేటు పడిపోయింది. ఇక యువ ఆటగాళ్ల విషయానికొస్తే వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ తీవ్రంగా నిరాశపరిచాడు. మూడు టెస్టులు ఆడిన గిల్.. 18 సగటుతో కేవలం 91 పరుగులు మాత్రమే చేశాడు. అతని అత్యధిక స్కోరు కేవలం 31 మాత్రమే కావడం గమనార్హం. ఇక గిల్ లాంటి ప్లేయర్లకు చాలా అవకాశాలు ఇవ్వడంపై మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ మండిపడ్డాడు. ఇన్ని చాన్సులు ఇచ్చినా అతను సద్వినియోగం చేసుకోలేదని మండిపడ్డాడు. గిల్ ను మూడు ఫార్మాట్లలో ఆడిస్తున్నారని, అయితే అతను చాలా ఓవర్ రేటేడ్ అని శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు. గిల్ కు దొరికిన అవకాశాలు మరే ఇతర ఆటగాడికి లభించినట్లయితే అద్భుతాలు చేసి ఉండేవారని అభిప్రాయ పడ్డాడు. ఉదాహరణకు సూర్య కుమార్ యాదవ్ కు ఇన్ని చాన్సెస్ దొరికినట్లయితే టెస్టుల్లో పాతుకు పోయి ఉండేవాడని పేర్కొన్నాడు. తను ఒక టెస్టు మాత్రామే ఆడాడని, ఆ తర్వాత తనను పక్కన పెట్టి లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ కు మాత్రమే పరిమితం చేశారని ఆరోపించాడు. ఇక యంగ్ ప్లేయర్ల కోసం చూసినట్లయితే సాయి సుదర్శన్, రుతురాజ్ గైక్వాడ్ రూపంలో చాలామంది నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారని వ్యాఖ్యానించాడు. దేశవాళీల్లో టన్నుల కొద్ది పరుగులు సాధిస్తున్నా, రుతురాజ్ కు జాతీయజట్టులోకి పిలుపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

### రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టెన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్(చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెండి ఆభరణాలపై హాల్‌మార్కింగ్!

### ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కన్స్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారు.వెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# మారుతి కార్లపై 2 లక్షల రాయితీ

### ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారాలపై ఈ డిస్కౌంట్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. ఒకవైపు ధరలు పెంచుతూనే మరోవైపు ఎంపిక చేసిన మాడళ్లపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. నూతన సంవత్సరంలో నెక్సా షోరూంలో పలు మాడళ్లను కొనుగోలు చేసిన వారికి రూ.2.5 లక్షల వరకు రాయితీ పొందవచ్చునని సూచించింది. ప్రీమియం వాహనాలను విక్రయించడానికి ఈ ప్రత్యేక షోరూంలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటిలో ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారా మాడళ్లు ఉన్నాయి. వీటి వివరాలు..

ఎక్స్ఎల్6పై రూ.50 వేల రాయితీ

ప్రీమియం మల్టీపర్పస్ వాహనమైన ఎక్స్ఎల్6ని రూ.50 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంట్లో స్క్రాపింగ్ బోనస్ కింద రూ.25 వేలు, ఎక్సేంజ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది. ఈ ఆఫర్లు పెట్రోల్, సీఎన్‌జీ మాడళ్లకు మాత్రమే వర్తించనున్నదని, డీజిల్ వాహనానికి వర్తించని స్పష్టంచేసింది.

బాలెనోపై 90 వేల డిస్కౌంట్

బాలెనో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి సంస్థ ఏకంగా ఈ వాహనంపై రూ.90 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.40 వేలు, ఇతర రాయితీల కింద మరో రూ.20 వేలు అందిస్తున్నది. అలాగే ఎక్సేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది.

**ఇగ్నిస్‌పై 90 వేలు..**

ఇగ్నిస్ మాడల్‌పై రూ.75 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.45 వేలు, ఎక్సేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.30 వేలు, కార్పొరేట్ రాయితీ కింద మరో రూ.2,100 రాయితీ ఇస్తున్నది.

**గ్రాండ్ విటారాపై 1.18 లక్షలు**

గ్రాండ్ విటారాపై రూ.1.18 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది సంస్థ. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.65 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.50 వేలు, కార్పొరేట్ బోనస్ కింద మరో రూ.3,100 ఇస్తున్నది.

# ఖమ్మం లో అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ఖమ్మం /అక్షిత బ్యూరో :



ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు.ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని ప్రాథమికంగా షేక్ నజీర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

# మృతురాలి కుటుంబానికి సహాయం

కొమురవెల్లి అక్షిత న్యూస్:



కొమురవెల్లి మండలంలోని గురువన్న పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరపు గంగమణి గత శుక్రవారంరోజునమరణించడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెరుగుకృష్ణ,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మండ్ల పల్లి చంద్రం, మరియు నాయకులు బుడిగె ఐలేని, బుడిగె అశోక్, తుక్కోజి సుధాకర్, కొయ్యడ శ్రీనివాస్, బచ్చుల ఉపేందర్, జిల్లా సంపత్, బుడిగె రాజు, దండు రమేష పాల్గొన్నారు.

# ములుగు ఏజెన్సీలో గోదావరి ఇసుక దందాలు

మంగపేట, అక్షిత న్యూస్ :



ములుగు ఏజెన్సీలో గిరిజన ఇసుక సొసైటీలపై పెత్తనం చేయడానికి గిరిజనుల మధ్యలో గొడవలు సృష్టిస్తున్నారు పేరుకు ఆదివాసి గిరిజన సొసైటీలు కానీ పెత్తనం మొత్తం గిరిజనేతరులదె రైజింగ్ కాంట్రాక్టర్ లు కూడా గిరిజనేతరుల కనుసైగలో పనిచేస్తున్నారు కానీ ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు సభ్యులకు అ ఊరుకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా రైజింగ్ కాంట్రాక్టర్లు ఇవ్వకుండా రాజకీయ అండతో పలుకుబడితో గిరిజనేతరులు అడ్డుకుంటున్నారు గిరిజన ప్రాంత ఖనిజ సంపాదను అక్రమంగా దొసుకుంటూ అమాయక ఆదివాసి గిరిజనులకు మాయ మాటలు చెప్పి ఎవరైతే ఇబ్బందులు పెడుతున్నారా వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలి లేని యెడల మా గిరిజన సొసైటీలకు ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేస్తూనం ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, మరియు ప్రజా సంఘాల నాయకులు తోలేం నరసింహారావు ,పోదెం నాగేష్, అన్నెబోయిన సమ్మయ్య, నల్లబోయిన లక్ష్మణ్ రావు, తోలేం సుధాకర్ ,కొమరం రవి, మారబోయిన గోవర్ధన్ ,పిట్టల సారయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం. నాగభూషణం..

మేడ్చల్,అక్షిత బ్యూరో :





తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియామకం..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ కు చెందిన డా.పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా.పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రానిఅందజేశారు. ఈసందర్భంగాడా.పెండెం. నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు సామల వెంకటేశం ఒడిచేర్ల మారుతి వల్లకాటి శ్రీను విష్ణు గోవర్ధన్ ఆంజనేయులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగులకు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమిషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ డా.హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కబంధ హస్తాల్లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు..









## ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు ఉన్న ఆగని అక్రమ నిర్మాణాలు..

## కంటైనర్లు వేసి అడ్డదారిలో ట్రైబల్ వెల్ఫేర్ ల్యాండ్ ను కాజేసేందుకు భారీగా స్కెచ్..

## వరుస వార్త కథనాలు,ఫిర్యాదులకు స్పందించని రెవెన్యూ అధికారులు

మేడ్చల్,అక్షిత బ్యూరో :

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కాపాడటంలో రెవెన్యూ అధికారులు విఫలమైపోతున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.కాలిజాగా కనిపిస్తే చాలు కబ్జాదారులు వాలిపోతున్నారు,దొమ్మరపోచంపల్లి సర్వే నంబర్ 120/11లో కంటైనర్లు వేసి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు కొందరు కబ్జాదారులు భారీగా స్కెచ్ వేశారు...దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని సర్వే నంబర్ 120/11 లోని రెండు ఎకరాల 25 గుంటల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐపీఎస్ ఆదేశాలతో 9 సంవచ్చరాల క్రితం స్థానిక రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహల కోసం కేటాయించారు,స్థానిక ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు లు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలిసి హాస్టల్ భవన నిర్మాణాలకు 2019లో భూమిపూజ చేశారు,కబ్జాదారులు కోర్టును ఆశ్రయించడంతో హాస్టల్ భనన నిర్మాణానికి బ్రేక్ పడింది,కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా సదరు భూమిలో కంటైనర్లు వేసి కబ్జాలు జోరుగా సాగుతున్నాయి,కబ్జాలపై వరుసగా వార్తా కథనాలు వెలువడుతున్నా రెవెన్యూ అధికారులకు పలు ఫిర్యాదులు అందినా సంబంధిత అధికారులు పట్టించుకోవ డంలేదు, గత 5 నెలల నుండి కబ్జాల పర్వం జోరందుకుంది,కాసులకు కక్కుర్తి పడుతున్న రెవెన్యూ అధికారులు కబ్జాదారులు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి,తహసీల్దార్ ను వివరణ కోరగా ట్రైబల్ వెల్ఫేర్ కోసం కేటాయిచింది వాస్తవమే అన్నారు,కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలం కబ్జాలతో కనుమరుగవుతుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం,స్థానిక ఆర్ ఐ కనుసన్నల్లోనే అక్రమనిర్మాణాలు జోరందుకున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి,సర్వే నంబర్ 120 లో 59 జీవో పేరుతో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు..

### ట్రైబల్ వెల్ఫేర్ కోసం కేటాయింపులు ఇలా..

దుండిగల్ మండల దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 120 లోని ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్ రావు ఐపీఎస్ 2015లో ట్రైబల్ వెల్ఫేర్ విభాగం కమీషనర్ అభ్యర్థనమేరకు ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలకోసం అనువైన ప్రభుత్వ భూమిని కేటాయించాలంటూ సిఫారసు చేశారు,పరిశీలించిన స్థానిక రెవెన్యూ అధికారులు 120/11 లోని ప్రభుత్వ భూమిని ఐదు సబ్ డివిజన్లు గా విభజించి 2016 లో ప్రొసీడింగ్ లెటర్ ఎల్సీ3/2226/2016 కింద 0.25 గుంటలు,ప్రొసీడింగ్ లెటర్ ఎల్సీ3/2185 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ లెటర్ ఎల్సీ3/2184 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ లెటర్ ఎల్సీ3/2183 కింద 0.20 గుంటలు,ప్రొసీడింగ్ లెటర్ ఎల్సీ3/2178 కింద 0.20 గుంటలు మొత్తం 2.25 ఎకరాల ప్రభుత్వ భూమిని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల కోసం కేటాయించారు,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో స్థానిక శాసన సభ్యులు కె.పి వివేకానంద,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసన మండలి సభ్యుడు శంభిపూర్ రాజులు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కలసి 2019 లో భూమి పూజ చేశారు,కబ్జాదారులు కోర్టుకు వెళ్లడంతో నిర్మాణాలు భూమి పూజ దశలోనే ఆగిపోయాయి,కోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడంలేదు...

### కోర్టును తప్పుదోవ పట్టిస్తూ. కొందరు ఆర్డర్లు తెచ్చి ఎదెచ్చగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు..

దొమ్మర పోచంపల్లి సర్వే నంబర్ 120/11 లోని ప్రభుత్వ భూమిని కాజేసేందు కొందరు కబ్జాదారులు స్కెచ్ వేశారు,ఈ క్రమంలో కోర్టును పక్కదోవ పట్టిస్తూ సర్వే నంవర్ 127 లోని ప్రయివేట్ భూమిని చూపిస్తూ సర్వే నంబర్ 120/11 ప్రభుత్వ భూమికి కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించి 58,59 జీవో ల పేరుతో అక్రమనిర్మాణాలకు తెరలేపారు,సదరు కబ్జాలపై ఆర్డీఓ చర్యలు చేపట్టాలంటూ డిమాండ్ వినిపిస్తుంది..

### ప్రభుత్వ స్థలాలలో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు..

సర్వే నంబర్ 120/11 ప్రభుత్వ భూమిలో జరుగుతున్న కబ్జాలపై తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ ను వివరణ కోరగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు,ఫిర్యాదులు అందాయని,కబ్జాలు తొలగించాలంటూ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు,ఆదేశాలు జారీ చేసి రోజులు గడుస్తున్నా స్థానిక ఆర్ ఐ కబ్జాలపై చర్యలు చేపట్టకపోవవడం పలు అనుమానాలకు తావిస్తుంది.వినికిడి ఏది ఏమైనా ప్రభుత్వ స్థలము కాపాడాలని ప్రజలు కోరుతున్నారు...

# అవగాహనతో ఒక ప్రాణమైన మనం కాపాడుకోగలగాలి

## మద్యం సేవించి స్టీరింగ్ పట్టుకోవద్దు

## ఆర్టీవో సురేష్ రెడ్డి

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :



రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక ప్రాణమైనమనంకాపాడుకోగలగాలని జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అధికారి సురేష్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఫోర్ వీలర్ హైటెక్ బస్టాండ్ వద్దసూర్యాపేట లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్అధ్యక్షులు మరికంటి అంబేద్కర్ ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని డబ్ల్యూహెచ్వో ద్వారా తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆ మరణాలను నివారించేందుకు రోడ్డు భద్రత మాసోత్సవాలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోగా 6 లక్షల మంది వికలాంగులుగా మిగిలారని వీరంతా 35 సంవత్సరాల యువకులేనని అన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపవద్దని ఎక్కువగా ప్రమాదాలు అతివేగంతోనే జరుగుతాయని మద్యం సేవించి డ్రైవర్లు స్టీరింగ్ ముట్టుకోవద్దన్నారు. రోడ్ సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎం వి ఐ జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైవర్లకు ఓపిక ఉండాలని వేగం కన్నా ప్రాణం మిన్న అని వాహనాలు నడిపే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరిగిన టైర్లతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రయాణంలో పగిలే ప్రమాదం ఉందని దాంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముందుగా వాహనం ఎక్కి స్టీరింగ్ పట్టుకున్న వెంటనే సెంటర్ మిర్రర్ ను సరి చేసుకుంటే వెనుక నుంచి వచ్చే వాహనాలు అన్ని కనిపిస్తాయని తెలిపారు. లాంగ్ డ్రైవ్ చేసినప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్ర మత్తులో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయవద్దని నిద్రమత్తు ప్రమాదాలకుదారితీస్తుందన్నారు. అనంతరం రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులను పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించి రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో వెంకట్ వీరయ్య కోటాచారి సంతూశేఖర్ యుగంధర్ శ్రీను ఉదయరెడ్డి ప్రసాద్ అంబేద్కర్, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:





మంగళవారం, జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెల్ కంపెనీ సౌజన్యంతో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భవిష్యత్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, అందుకోసం ఈ ప్రయోగశాల విద్యార్థినీవిద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని తెలిపారు. అలాగే పాఠశాల విద్యార్థులతో అనేక అంశాలపై ప్రశ్నలు వేస్తూ వారి తెలివితేటలను పరిశీలించి, విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు.అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రమేష్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సునంద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. కృష్ణమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ బి. నరసింహారావు, జిసిడిఓ గౌసియా బేగం, సైన్స్ ఆఫీసర్ సిహెచ్. ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి వి. రాజేందర్, జెడ్పిఎస్ఎస్ తొర్రూర్ ప్రధానోపాధ్యాయులు రమేష్, స్మైల్ ఫౌండేషన్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ముల్లోకాలు ఏలే తల్లి

శ్రీకాళహస్తి స్థల పురాణం ఆధారంగా మంచు విష్ణు కథానాయకుడిగా తెరకెక్కిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్ పార్వతీదేవి పాత్రను పోషించింది. సోమవారం పాత్ర తాలూకు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'ముల్లోకాలు ఏలే తల్లి..భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి..శ్రీకాళహస్తిలో వెలసిన శ్రీజ్ఞాన ప్రసూనాంబిక..' అంటూ పార్వతీదేవి వైశిష్ట్యాన్ని తెలియజెపుతూ ఫస్ట్‌లుక్‌ను ఆవిష్కరించారు. పార్వతీదేవి పాత్రలో ప్రసన్నవదనంతో దైవత్వం మూర్తీభవి ంచినట్లుగా కనిపిస్తున్న ఈ పోస్టర్ సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్న 'కన్నప్ప' చిత్రంలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్, బ్రహ్మానందం, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. భారీ వ్యయంతో మోహన్‌బాబు మంచు రూపొం దిస్తున్నారు.

# గుడ్ బ్యాడ్ అగ్లీ

తమిళ అగ్ర నటుడు అజిత్‌కుమార్ నటిస్తున్న భారీ పాన్ఇండియా సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. అధిక్ రవిచంద్రన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రిలీజ్ డేట్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో తుపాకీ చేతబట్టి సోఫాలో కూర్చున్న అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఇందులోని అజిత్ పాత్రలో మల్టీ లేయర్లుంటాయని, దర్శకుడు అధిక్ రవిచంద్రన్ అద్భుతమైన కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. తిష కృష్ణన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్, సునీల్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అభినందన్ రామానుజం, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.





# తన అందచందాలతో మతిపోగొడుతున్న శర్వరి వాగ్

# గాలి ఊయలలో..

జీవా, రాశీఖన్నా జంటగా నటిస్తున్న చిత్రం 'అగాథియా'. పీరియాడిక్ హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి పా.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 31న విడుదలకానుంది. ఈ సినిమాలో 'గాలి ఊయలలో..' అంటూ సాగే మెలోడీ గీతాన్ని సోమవారం విడుదల చేశారు. యువన్‌శంకర్ ఈ పాటను స్వరపరిచారు. ఇళయరాజా సిగ్నేచర్ పియానో పీస్‌తో ప్రారంభమైన ఈ పాట సోల్‌ఫుల్ మెలోడీగా మెప్పిస్తుందని, యువన్‌శంకర్ కంపోజ్ చేసిన మెలోడీ పాటలన్నింటిలో ఉత్తమంగా నిలుస్తుందని దర్శకుడు పా. విజయ్ ధీమా వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఎన్నో మెలోడీ పాటలకు బాణీ కట్టానని, అన్నింటిలో ఈ పాట చాలా ప్రత్యేకమని స్వరకర్త యువన్‌శంకర్ రాజా పేర్కొన్నారు. ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలో విజువల్స్ అబ్బురపరుస్తాయని, వెండితెరపై సరికొత్త ప్రపంచాన్ని చూసిన అనుభూతికిలోనవుతారని మేకర్స్ తెలిపారు.





# టీ సిరీస్‌లో అమరన్ దర్శకుడి సినిమా

తమిళ చిత్రం 'అమరన్'తో ప్రతిభావంతుడైన దర్శకుడిగా గుర్తింపును తెచ్చుకున్నాడు రాజ్‌కుమార్ పెరియసామి. శివకార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన ఈ సినిమా దేశభక్తి, ప్రేమ, కుటుంబ అనుబంధాల నేపథ్యంలో ప్రేక్షకుల్ని మెప్పించింది. సున్నితభావోద్వేగాలను హృద్యంగా తెరపై ఆవిష్కరించాడని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామిపై ప్రశంసలొచ్చాయి. ఈ నేపథ్యంలో బాలీవుడ్ అగ్ర నిర్మా సంస్థ టీ సిరీస్ రాజ్‌కుమార్ పెరియసామితో భారీ పాన్ ఇండియా సినిమాకు సిద్ధమవుతున్నది. ఈ విషయాన్ని టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ ప్రకటించారు. 'అమరన్' చిత్రంలో దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ బ్రిలియన్స్ తమను ఎంతగానో ఇంప్రెస్ చేసిందని భూషణ్ కుమార్ అన్నారు. టీ సిరీస్ వంటి గొప్ప సంస్థలో సినిమా ఛాన్స్ రావడం ఆనందంగా ఉందని, 'అమరన్' స్థాయిలోనే ఈ సినిమా కోసం మంచి కథను సిద్ధం చేస్తున్నానని దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి పేర్కొన్నారు. ఈ ఏడాది చివరలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనున్నట్లు తెలిసింది. త్వరలో నటీనటుల వివరాలను ప్రకటించనున్నారు.

## వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలి...!

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని, వసతి గృహాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సి బాలుర, బాలికల వసతి గృహాల నిర్వహణ తీరును స్వయంగా సందర్శించి పరిశీలించారు. వసతి గృహాల ఆవరణ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం భోజన శాలను సందర్శించారు. మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదనంతరం సముద్రాల గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డ్ ల నిర్వహణ తీరును పరిశీలించి సక్రమంగా నిర్వహించాలన్నారు. నర్సరీని సందర్శించి మొక్కలకు సంబందించిన బ్యాగ్ లను పరిశీలించి ఫిల్లింగ్ సరిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ డి.ఈ., ఈ జి.ఎస్.ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న మాదిగల మహా ప్రదర్శన



**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి7న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కవులు, రచయితలు,కళాకారులు,గాయకులు,డప్పు కళాకారులు,మేధావులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు హుజూర్ నగర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేరిగా మట్టపల్లి ఆధ్వర్యంలో బయలుదేరిన ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ, ఎంజెఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ, హుజూర్ నగర్ నియోజకవర్గం ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ మాదిగ తదితరులు.

## దొంగలు హల్ చల్

### రూ.12 లక్షల విలువైన ఆభరణాలు చోరి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని కృష్ణమానస కాలనీలో తాళం వేసిన పందిరి వేణు ఇంట్లో దొంగలు పడి సుమారు 12లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు కొంత నగదు చోరికి గురైంది ఇంటి తలుపుకు తాళం వేసి పందిరి వేణు ఈ నెల 5న కుటుంబంతో కలిసి తిరుపతికి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున వారు తిరిగి వచ్చి చూడగా, ఇంటి మెయిన్ డోర్ గొళ్ళెం తెరిచి ఉందని తెలిపారు. పడక గది తలుపు పగలగొట్టి అల్మారాను తెరిచి అందులో ఉన్న దాదాపు 15 తులాల బంగారం, వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయని పోలిసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అల్మారా నుండి కొంత నగదు కూడా దొంగిలించారు. ఫిర్యాదును స్వీకరించి సెక్షన్ 331(4),305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశామని సిఐ కె.వీరబాబు తెలిపారు. క్లూస్ టీం సిబ్బంది సందర్శించి వేలి ముద్రలు సేకరించారు. దొంగిలించబడిన వస్తువులను త్వరగా రికవరీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.





## ఆటో బైక్ ఢీకొనడంతో ద్విచక్ర వ్యక్తికి తీవ్ర గాయాలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన రహదారిపై సాయంత్రం ఎదురుగా వస్తున్న ఆటోను చింతపల్లి మండలానికి చెందిన రాము అనే వ్యక్తి నాంపల్లికి ద్విచక్ర వాహనంపై మద్యం సేవించి వస్తున్న వాహనదారుడు ఆటోను ఢీకొనడంతో తీవ్రంగా గాయాలైనట్లు తెలిపారు. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేయగా వ్యక్తిని నాంపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. గాయలైన వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



# వైరస్... అప్రమత్తత అవసరం







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యాసంస్థల్లో, హాస్టళ్లలో విద్యార్థులకు పరిశుభ్రతపై, వైరస్ గురించి అవగాహన కల్పించి హ్యూమన్ మెటా న్యూమో వైరస్(హెచ్ఎంపివి) సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు. స్థానిక ఎఆర్సి గార్డెన్స్ లో హ్యూమన్ మెటాన్యుమో వైరస్ (హెచ్ఎంపివి)గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అంచుకు కూడ వైరస్ రాకుండా చూసుకోవాలని కోరారు. శనివారం ప్రభుత్వ డాక్టర్స్, ఆదివారం ప్రైవేట్ డాక్టర్స్ వైద్య సేవలందించాలని కోరారు. రాష్ట్రంలో మిర్యాలగూడలో అందరికంటే ముందు అవగాహన సదస్సు నిర్వహించారని ఆయన తెలిపారు. వైరస్ వల్ల వ్యాధి సంక్రమిస్తుందని నివారణ చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ కోరారు. తీవ్రమైంది కాదని డాక్టర్ జె.రాజు అన్నారు. కార్బో హైడ్రేట్స్ తీసుకోవడం తగ్గించుకోవాలి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు. సదస్సులో తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, డాక్టర్ సంజయ్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ కిషోర్, ఎంఈఓలు ఎల్. బాలు, బాలాజినాయక్, సక్రునాయక్, వరలక్ష్మిలు పాల్గొన్నారు.

# పథకాలు.. ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగుల కు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమీషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత... మన రక్షణ

### రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ఎస్ఐ ముత్తయ్య దిశానిర్దేశం




**హుజుర్ నగర్, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని భద్రతా నియమాలను పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా తమ వాహనం యొక్క ఆర్సీ మరియు లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. టూ వీలర్స్ నడిపే వాహనదారులకు హెల్మెట్ ఒక రక్షణ కవచమని వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ తప్పక దరిస్తామని ద్విచక్ర వాహన దారులతో ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్, జహీర్, కాశయ్యలు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్ లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల్లోని మ్యుటేషన్, పీఓబీ, సక్సెషన్, కోర్టు కేసులు, టీఎం 33 మాడ్యూల్స్ ల పరిష్కారంలో వేగం పెంచి సత్వరమే పూర్తిచేయాలని సూచించారు. అలాగే వాటికి సంబంధించిన రికార్డులను సరైన విధంగా పరిశీలించి, ఆ ఫైల్ లను తిరిగి పంపించాలని ఆదేశించారు. అదే విధంగా ఆయా భూములకు చెందిన సంబంధిత పత్రాలతో పాటు ఫీల్డ్ పొజిషన్ నివేదిక తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, తహసీల్దార్ లు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 8 జనవరి 2025

పేజీలు : 8


# విద్యార్థుల్లో సృజనాత్మక వెలికి తీయాలి

- విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి
- జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ఆలోచనలతోనే ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, వీటిని గుర్తించి ప్రోత్సహించేది తల్లిదండ్రులతో పాటు గురువులేనని జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సేజ్ లోని ఎస్.వి.కె.ఎం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 33 జిల్లాల నుండి వచ్చిన ప్రదర్శనలు మంత్రి తిలకించి విద్యార్థులను ఆవిష్కరణలు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ...మిగతా 3లో





## టెలికాం అడ్వైజరీ మెంబర్లను సన్మానించిన పరికపల్లి శ్రీను

వార్త 8లో



## జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

వార్త 8లో

## తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"

-ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం
-పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
-సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే
-పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు

వార్త 3లో



# సమస్యల సాధనకు ప్రజా ఉద్యమాలు

- హామీలు అమలు చేయని ప్రభుత్వాలు
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి





వార్త 2లో



## ఫోటోగ్రాఫర్ కాట్రేగు సంజీవ కు జాతీయ అవార్డు

వార్త 8లో

# సమస్యల సాధనకు ప్రజా ఉద్యమాలు

## -హామీలు అమలు చేయని ప్రభుత్వాలు మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పాలకులు అవలంభిసస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భవిష్యత్ లో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాజకీయాల్లో చొరబడి ప్రజాస్వామ్యన్నీ ఖూని చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో పోటీ చేయండి, కోట్ల రూపాయలు ఖర్చు చేసి అధికారంలోకి వచ్చాక సంపాదించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికలలో 6 గ్యారంటీలు చెప్పిందని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన హామీలు అమలు కాలేదన్నారు. అమలు చేసిన కొన్ని హామీలు కూడా పూర్తిగా అమలు చేయడంలేదన్నారు. హామీలు అమలుకు నిధుల కొరత సాకు చూపడం సరికాదన్నారు. ఎన్నికల ముందు రాష్టం అప్పుల్లో ఉన్నదని కాంగ్రెస్ కు ముందే తెలుసునని, అయిన హామీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం అమలు కాకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి వస్తున్నదన్నారు. వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి నిధులు



పిలుపునిచ్చారు. మంగళవారం నార్కెట్ పల్లిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్రంలో బీజేపీ, రాష్టంలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలో వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమైందని ఆరోపించారు. మోడీ పాత విధానాలే అవలంభిస్తున్నారని, ప్రజల దృష్టిని మల్లించేందుకే జమిలి ఎన్నికలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు జమిలి ఎన్నికలు కావాలని కోరుకోలేదని అయిన ప్రజాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జమిలి ఎన్నికలు అంటూ హడావుడి చేస్తూన్నారని ధ్వజమెత్తారు. మతం, సెంటిమెంట్ పేరుతో దేశంలో ప్రజల్లో ఐక్యత లేకుండా చేస్తున్నారన్నారు. రాజకీయాన్ని ఒక పెద్ద వ్యాపారంగా మార్చారని, బడాబాబుల, కార్పొరేట్ శక్తులు కేటాయించడం హర్ష నీయమన్నారు. సీపీఎం ఉద్యమాల ఫలితమే నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, నారి ఐలయ్య, కందాల ప్రమీల, సయ్యద్, హాషం, లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలి

## మేధావుల సంఘీభావ సభ కరపత్రం ఆవిష్కరణ.

## ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 11న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డుల గల అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘీభావ సభకు సంబంధించిన కరపత్రాలను ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రొఫెసర్ కాశీం అధ్యక్షతన మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి పర్వతాలు, పిడమర్తి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి రమేష్, బోల్లి కొండ కోటయ్య, నందిగామ ఆనంద్, పులి నరసింహారావు, మాదాసు బాబు, గంధం బుచ్చారావు, బొడ్డు హుస్సేన్, అక్షపతి, సైదులు, వెంకటేశ్వర్లు, ఏపూరి రాజు, గుండెపంగు రమేష్, ఏపూరి సత్యరాజు, సోమ పంగు గణేష్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"

**-ఖిల్లాపై శరవేగంగా రోప్ వే నిర్మాణం**

**-పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం**

**-సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే**

**-పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు**

**-పర్యాటకం గుమ్మంగా "ఖమ్మం" కావాలి**

**-ఖిల్లా పైనే రెస్టారెంట్ మినీ థియేటర్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యూ పాయింట్**

**-పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం ఖిల్లా తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై నేలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### నాణ్యతకు పెద్దపీట

టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

### హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా

ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు ఖిల్లా పై మినీ థియేటర్ రెస్టారెంట్ షాపింగ్ మాల్స్ వాటర్ ఫౌంటెన్ వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీయాలి








(మొదటి పేజీ తరువాయి)

మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మ ఆలోచన లకు పదను పెట్టి జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలోను సైన్స్ ప్రమోగశాలలు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాల లకు మెరుగైన సౌకర్యాలు సమకూరుస్తుందని అన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచం లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య ను అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారాన్ని అందించాలని సమాజానికి ఇవ్వాలన్న భావనను కలిగించాల్సిన అవసరముం దన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ఆవిష్కర ణలు తనను ఎంతో అబ్బుర పరిచాయన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విద్యార్థులు చక్కని ఆవిష్కరణలు రూపొందించారని ఆహారం ఆరోగ్యం, పరిశుభ్రుత, రవాణా, సహజ వ్యవసాయం వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ఆలోచనలకు పదను పెట్టి ప్రయోగాలు రూపొం దించారని అన్నారు.మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ అన్నట్లు కలలు గనాలి కలలను సాకారం చేసుకోవాలి అని అన్నారు. యువ శాస్త్ర వేత్తలు ప్రదర్శనలు భవిష్యత్ తెలంగాణ కు దిక్సూచి కావాలని అన్నారు.ఎమ్మెల్సీ ఏ.వి.యన్ రెడ్డి మాట్లాడుతు పాఠశాలల్లో సైన్స్ ప్రయోగ శాలలు ఉండాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులు ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలను ప్రోత్సహించేందు కోసం వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు 33 జిల్లాల నుండి 861 ప్రదర్శనలు వచ్చాయన్నారు. విద్యార్థుల ఆవిష్కరులకు పెటెంట్ హక్కు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన ప్రదర్శనలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శన చేస్తున్నట్లు,33 జిల్లాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారు రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు పాలమూరు జిల్లాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తునట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అద్భుత ఆవిష్కరణలు వైజ్ఞానిక ప్రదర్శనలో ఆవిష్కృతం చేస్తున్న విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఆద్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు రూపొందించిన డిజిటల్ కాంటెంట్ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లాగ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్,, జిల్లా ఎస్పీ జానకీ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# మా అమ్మకు ప్రాణ భిక్ష పెట్టండి

## ముగ్గురు పిల్లలు ఆపన్న హస్తం కొరకు ఎదురు చూపులు

**నల్గొండ అక్షిత బ్యూరో**

కట్టంగూరు మండలం ఐటిపాముల గ్రామానికి చెందిన నిర్మలకు తిప్పర్తి మండలం ఇండ్లూర్ గ్రామానికి చెందిన చెట్టుపల్లి రమేష్ తో వివాహము జరిగింది ముగ్గురు సంతానం కలిగారు తద్వారా తొమ్మిది సంవత్సరాల నుండి మెల్లమెల్లగా నిర్మల ఆరోగ్యం క్షినించటం వల్ల భర్త రమేష్ కు వచ్చేటటువంటి చాలి చాలని రోజువారీ కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటూ ఇల్లు కట్టుకోవడానికి దాచుకున్న



డబ్బులను కూడా భార్య వైద్యం కొరకు ఖర్చు అవడంతో తనకున్న ముగ్గురు పిల్లలకు తినటానికి తిండి పెట్టలేని దీన స్థితిలో ఉన్నప్పటికీ భార్యను దేవుళ్ళ వద్దకు తిప్పి చూపిస్తూ వచ్చాడు కానీ మానసిక రోగంతో మరింత ఆరోగ్యం క్షీణించి తనను తాను కూడా మరిచిపోయే పరిస్థితికి చేరుకొని రోడ్లపై రాత్రి పగలు తేడా లేకుండా తిరుగుతూ ఉండడంతో ఈనెల రెండవ తారీఖున నలగొండ అక్షర హాస్పిటల్ లో చేర్పించి వైద్యం కొరకు డాక్టర్ ను సంప్రదించగా ఈవిడ ఆరోగ్యం చాలావరకు క్షీణించిపోయిందని కోలుకోవడానికి కొంత టైంతో పాటు దాదాపు ఒక మూడు నాలుగు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో అంత డబ్బు నా వద్ద లేదని నా భార్యను ఎలా కాపాడుకోవాలో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశాడు ఇంత డబ్బు నా వద్ద లేదని ఎవరైనా దయచేసి మంచి మనసుతో ఎవరికి తోచినంత వారు సహాయం చేసి నా భార్య ప్రాణాలను కాపాడుకోవడానికి ఆర్థిక సహాయం చేసి నా భార్యకు ప్రాణ దీక్ష పెట్టగలరని కంటతడి పెడుతూ ఆపన్న హస్తం కొరకు ఎదురు చూస్తున్నారు




ఎవరైనా పెద్ద మనసుతో మా అమ్మ ప్రాణాలను కాపాడుకోవడానికి ఆర్థిక సహాయం చేయగలరని తన ముగ్గురు పిల్లలు కంట తడి పెడుతూ ప్రాధేయపడితున్నారు సహాయం చేయవలసిన వారు ఈ క్రింద తెలిపిన ఫోన్ పే గూగుల్ పే నెంబర్ కు ఆర్థిక సహాయం చేయగలరని కోరుతున్నాం SBI Ac.no. 41837996990…..IFSC Code.SBIN0008807 Phone pay,Google pay no 8340886813 చెట్టుపల్లి రమేష్

# తెలంగాణ బీజేపీ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## - బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

కాంగ్రెస్ గూండాలు హైదరాబాద్ నాంపల్లి లో ఉన్న బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసి కార్యకర్తలను గాయపరచడం అమానవీయ చర్య అని నాంపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానుగంటి మహేష్ గౌడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి రౌడీయిజం ప్రజాస్వామ్యానికి మచ్చబీజేపీ కార్యకర్తలపై దాడి చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తమ బలహీనత అప్రజాస్వామిక వైఖరిని బయట పెట్టుకుంది. మా కార్యకర్తల రక్తపు ప్రతి బొట్టుకి మా పోరాటం జవాబు ఇస్తుంది.మా కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాదు అది లక్షలాది కార్యకర్తల కృషి ప్రజలకు సేవచేసే సంకల్పానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి దాడి మాకు మరింత బలాన్ని ఇస్తుంది.మేము ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులైన గూండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం రౌడీయిజాన్ని తిప్పికొట్టే శక్తి బీజేపీ యువతలో ఉంది అని ఆయన హెచ్చరించారు.



# చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై మంత్రుల బృందాన్ని కలుస్తాం

## జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్

**చేర్యాల జనవరి 7 అక్షిత ప్రతినిధి:**



చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశంపై ఈనెల 20 తర్వాత మంత్రుల బృందాన్ని కలసి ఈ ప్రాంత ఆకాంక్షా, ఆవశ్యకతను తెలియజేస్తామని జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో మాజీ ఎంపీపీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారణి అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో డా.పరమేశ్వర్ మాట్లాడుతూ.. గత నెలలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన సందర్భంలో డివిజన్ ఏర్పాటు కు కలెక్టర్ అనుకూలమైన వైఖరి తెలపడం వల్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత తీవ్రతరం చేయడంలో భాగంగా ఈనెల 20తర్వాత మంత్రుల బృందంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను కలుడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు పుర్మ ఆగంరెడ్డి, అందే అశోక్, అందె బీరయ్య, మల్లిగారి యాదయ్య, కొమ్ము నర్సింగ రావు, దాసరి శ్రీకాంత్, మేక మల్లేశం, మంజె మల్లేశం, ఆవుశర్ల యాదయ్య, సుందరగిరి భాస్కర్, చెరుకు రమణా రెడ్డి, రామడుగు బాల రాజు, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, పాల లక్ష్మీ నారాయణ, బుట్టి సత్యనారాయణ, ఈరి భూమయ్య, ఎండీ. జహురద్దీన్, గూడ రాజిరెడ్డి, దండ్యాల లక్ష్మారెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, మోకు ఉదయ్ రెడ్డి, కురారం బాల నర్సయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పిల్లి చంద్రం,వెంకటాద్రి, ఆరుట్ల వినిత్, జిల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జెన్కోలో ఏఈఈ ఉద్యోగం సాధించిన సిరిపురం శ్వేత

## - అంతులేని ఆనందంలో తల్లిదండ్రులు

## - అభినందనలు తెలిపిన గ్రామస్తులు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామానికి చెందిన సిరిపురం శ్వేత విద్యుత్ శాఖలోని జెన్కోలో ఏఈఈగా ఉద్యోగం సాధించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గోవింద్ పెట్ గ్రామానికి చెందిన సిరిపురం సాయేందర్, నాగమణి దంపతుల కుమార్తె శ్వేత ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు గోవింద్ పెట్ లోని శ్రీవాణి విద్యానికేతన్ లో, 4 నుంచి 8వ తరగతి వరకు ఆర్మూర్ లోని సెంట్ ఆన్స్ స్కూల్, 9,10వ తరగతి ఆర్మూర్ లోని మోడల్ స్కూల్, ఇంటర్మీడియట్ (ఎంపీసీ) హైదరాబాద్ లోని శ్రీగాయత్రీలో విద్యనభ్యసించింది. ఎంసెట్ ఇంజనీరింగ్ లో 3,852 ర్యాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో మెకానికల్ ఇంజనీరింగ్ లో సీటు సాధించారు. 2019 నుంచి 23 వరకు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తుండగా క్యాంపస్ సెలక్షన్ లో ఎల్ అండ్ టి, మారుతి సుజుకి కంపెనీలో రూ. 10 లక్షల ప్యాకేజీకి ఎంపిక కాగా శ్వేత జయిన్ కాలేదు. 2024 జులై లో విద్యుత్ శాఖలోని జెన్కోలో ఏఈఈ ఉద్యోగానికి పరీక్ష రాసింది. ఉద్యోగ సాధనకు కృషి చేస్తూనే కష్టపడి చదివి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు కళాశాలలో రోబోటిక్ అండ్ అటానమస్ కోర్స్ (పిఏఎస్) లో పీజీ సీటు సాధించింది. బెంగళూరులో పీజీ కోర్స్ చదువుతుండగానే విద్యుత్ శాఖలోని జెన్కోలో ఏఈఈగా ఉద్యోగం సాధించి సోమవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ లోని పాల్వంచలో ఏఈఈగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇంజనీరింగ్ విద్యాభ్యాసం చేస్తుండగానే ఏఈఈగా ఉద్యోగం సాధించిన శ్వేతను తల్లిదండ్రులు సాయందర్ నాగమణిలు మిఠాయిలు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. జెన్కోలో ఉద్యోగం సాధించిన శ్వేతను గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

### ఐఏఎస్ సాధించడమే లక్ష్యం

### -సిరిపురం శ్వేత, జెన్కో ఏఈఈ, గోవింద్ పెట్.

కష్టపడి చదివి జెన్కోలో ఏఈఈ ఉద్యోగం సాధించాను. ఈ ఉద్యోగంతో తాను ఆగేది లేదన్నారు. మరింత కష్టపడి చదివి సివిల్స్ లో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యం అన్నారు. తల్లిదండ్రుల లక్ష్యాన్ని నెరవేర్చడానికి మరింత కష్టపడి చదివి సివిల్స్ గోల్ ను సాధిస్తానన్నారు.




# బిజెపి నాయకులకు తగిన బుద్ధి చెబుతాం.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**



కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు బహిరంగ క్షమాపణ చెప్పకుంటే బిజెపి నాయకులకు తగిన బుద్ధి చెబుతామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చన్నారు. ఇందిరాగాంధీ హయాంలో గాని రాజీవ్ గాంధీ హయాంలో గానీ వైయస్సార్ హయంలో గాని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ.. రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటేబీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా, నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్రంలో రోడ్లపై తిరగనివ్వనని హెచ్చరించారు.

# బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధురీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

## రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గాదె శోభ రాణి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురిని వెంటనే బిజెపి నుంచి సస్పెండ్ చేయాలని రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గాదె శోభ రాణి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీ ప్రీయాంక గాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు.బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఆయన వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చున్నారు. నాడు ఇందిరాగాంధి ,రాజీవ్ గాంధీ ,హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.



బిజెపి అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసిల్దార్ హిమబిందు

## ఆర్డీవో కి వినతి పత్రం అందజేసి వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలన్న ఉషారాణి



**అక్షిత న్యూస్ అనంతగిరి**

వారసత్వంగా ఉన్న భూమిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన నెలకుర్తి ఉషారాణి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణను కోరుతూ వినతిపత్రం అందజేశారు.వివరాలకు వెళితే మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన నెల్లూరి వీరయ్యకు కొడుకు,కూతురు ఉన్నారు వీరయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోగా తనపై ఉన్న 12 ఎకరాల భూమిని ఆరు ఎకరాలు కూతురికి వచ్చేటట్లు వీలునామా రాశారు.అట్టి భూమిని అన్న తనకు తెలియకుండా పట్టా చేసేందుకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడనే విషయం తెలుసుకొని డిసెంబర్ 31 వ తారీఖున తన తండ్రి ఆస్తిలో నాకు వాటా ఉంటుందని తన ప్రమేయం లేకుండా తన తండ్రి ఆస్తిని ఎవరికి పట్టా చేయవద్దని అనంతగిరి తాసిల్దార్ కు ఫిర్యాదు అందజేశారు.కాగా జనవరి 02న సదురు తహసిల్దార్ హిమబిందు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు నెలకుర్తి ఉషారాణిని సభ్యులుగా చేర్చి తనకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా నెల్లూరు వీరయ్య కొడుకు కొడుకుకు పట్టా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లంచానికి లాలూచి పడి వారసురాలికి సమాచారం లేకుండా చేసిన పట్టాను రద్దుచేసి తండ్రి ఆస్తిని తనకు దక్కకుండా చేసిన తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన తండ్రి ఆస్తిని తనకు అప్పగించాలని ఆర్డీవో ను ఆమెకోరారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.


**సంగారెడ్డి, జనవరి 07 అక్షిత బ్యూరో:-**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చిన దరఖాస్తులను వ్యక్తిగత విచారణ జరిపి,గ్రామసభలలో చర్చించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్లు ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా ఇండ్లు ఉన్న లబ్ధిదారులకు ఇచ్చారు అని, లేని వారికి ఇవ్వలేదు, అన్న ఫిర్యాదు రాకుండా అధికారులుపారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అధికారుల విచారణ అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన



ఇల్లు లేని నిరుపేదలకు ఇందిర మహిళలకు లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో పెండింగ్ ఉన్న వాటిని, గ్రామాల్లో లేని వారిని గ్రామాలకు పిలిపించి వారి వివరాలు సేకరించి సర్వే పూర్తి అయ్యేలా అధికారులు చూడాలన్నారు. జిల్లాలోని కొల్లూరు ,తెల్లాపూర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అంగన్వాడి కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్యాధికారి, జిల్లా విద్యాధికారి, డిడబ్ల్యువోలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులతో చర్చించి ఇందిరమ్మ ఇండ్ల కింద బదిలీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొల్లూరు తెల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొసైటీల ఏర్పాటు కోసం సహకార శాఖ అధికారులతో చర్యలు చేపట్టాలని అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లు లబ్ధిదారులకు అందజేసేలా అధికారులు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్,హౌసింగ్ పీడీ చలపతి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంట్రాక్టులు పాల్గొన్నారు.



# రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వంగా కలిసిన చిన్నయ్య నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషనర్ ఆఫ్ మెంబర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని వారి నివాసమైన పాత లింగాల గ్రామంలో రఘునాధపాలెం మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పంటలపై రైతు సమస్యలపై చర్చించారు.

# గ్రేస్ సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు స్నాక్స్ పంపిణీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళలో పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనికెళ్ళ లో అమ్మపాలెం




ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల ఎస్సై సూరజ్ చేతుల మీదుగా పిల్లలకు దుప్పట్లు స్నాక్స్ పంపిణి చేశారు.కరోనా సమయంలో మండలం లో గల అన్ని గ్రామంలో నిత్యవసర వస్తువులు సైతం పంపిణీ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు 1000 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పెన్నులు పెన్సిల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు జి శ్రీనివాసరావు గ్రేస్ కళాశాలల ప్రిన్సిపాల్ శ్రీవేణు ఉమేష్ నరసింహారావు ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి కృష్ణయ్య మార్క్ ఫిజికల్ డైరెక్టర్ రంజాన్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి...

## కేంద్రం బడ్జెట్ లో విద్యకు పది శాతం నిధులు కేటాయించాలి

## ఎమ్మెల్సీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎన్నికల యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఉపాధ్యాయ విద్యారంగా సామాజిక సమస్యలపై శాసనమండలిలో నిరంతరం పోరాటమే తన ఎజెండా అని ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా తన పోరాటంతోనే ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మరొకసారి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ ఉద్యోగుల




సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కేంద్ర బడ్జెట్ లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాట్లకు 500 కోట్లు గ్రాంట్ గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు .మధ్యాహ్న భోజన కార్మికుల రేట్లు పెంచాలన్నారు. దీర్ఘకాలికంగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. తనకు ఉపాధ్యాయులు అంతా మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మంగ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కే జ్యోతి, పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు





**అక్షిత న్యూస్ అనంతగిరి**

మండల కేంద్రంలోని శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామికి మారి మలై విశేషం పారిసం సింహాసనపట్టుతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తీగల నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 10వ తారీకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ రఘునాథ స్వామి ఆలయాలు ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకుని భక్తుల అభిష్టాలను నెరవేర్చుకొని స్వామివారి అనుగ్రహం పొందాలనీ ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో తుమ్మల చలపతి పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

**చేర్యాల జనవరి 7 అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు, మంగళవారం చేర్యాల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల, పట్టణ అధ్యక్షులు కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్, సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, డిసిసి సహాయ కార్యదర్శి మంచాల చిరంజీవులు, కొమురవెల్లి ఆలయ మాజీ ఛైర్మెన్ ఆడేపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడేపు నరేందర్, తుమ్మలపల్లి సంజీవులు, ముస్త్యాల యాదగిరి,



డైరెక్టర్లు పాల లక్ష్మి నారాయణ, తడక లింగం, మామిడాల నాగరాజు, అల్లం శ్రీనివాస్, బైతి శ్రీను, బైరగోని భానుగౌడ్, నాయకులు ఎండీ జహిరోద్దిన్, కాశెట్టి ఉపేందర్, వెంకటయ్య, ప్రసాద్, బుచ్చి రాములు, శ్రీనివాస్, వెలుగల రఘువీర్, కాటం శ్రీనివాస్, యాదగిరి, బందిగ రాకేష్ కృష్ణ, అందె నాని, కర్క సంతోష్ రెడ్డి, అల్లం రవి, బుడిగే వెంకటేష్, రమేష్, సన్నీ, భూమని బాలరాజు, వినీత్, చింటూ మరియు పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయలక్ష్మి, తోళ్ళ రాజేశ్వరి, రేకులపల్లి విజయలక్ష్మి, సందింటి లక్ష్మి, పాల్గొన్నారు.

# లింగంపల్లి మార్కెట్ అభివృద్ధికి, రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య పరిష్కారంకి కృషి చేస్తాం...

## రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికె పూడి గాంధీ , జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , డిప్యూటీ కమీషనర్



ముకుంద రెడ్డి లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ గారు ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ గౌరవ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, రెడ్డి, రాంచందర్, పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్, అహ్మద్ పాల్గొన్నారు.



# ఘతం ఎంతో గణం ప్రస్తుతం శిధిలం






**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నక్షత్ర శాల,జియాలజికల్ మ్యూజియం పై నీలి నీడలు పాలన పై పట్టు సాదించలేకపోతున్న నాయకులువివాదాలు సృష్టి పరిష్కారం తోనే పుణ్య కాలం సరిపెడుతున్న వైనంగ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత 20 ఏళ్లలో చూసుకుంటే రోజురోజుకు ఇంకా తన ఉనికిని కోల్పోతుందని చెప్పుకోవాలి గతంలో ఉన్నటువంటి చారిత్రక కట్టడాలను అభివృద్ధి చేసుకుంటూ కొత్త అభివృద్ధి వైపు చూడవలసిన పాలకులు చారిత్రక కట్టడాల యొక్క ఆస్తుల్లో వాటాలు పంచుకునే పరిస్థితి తీసుకుపోతున్నారు.

## శిధిలావస్థలో వరంగల్ నక్షత్రాల

అస్తమిస్తున్న చరిత్ర లో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి నక్షత్రశాల గతంలో ఎంతో వైభవంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఎంతో ప్రసిద్ధి చెందింది రాష్ట్రంలో నలుమూలలో ఉన్నటువంటి వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు నక్షత్రాల సౌర కుటుంబం యొక్క వివరాలను భౌగోళిక పరిస్థితులను వరంగల్ పరిసర ప్రాంతాల్లో వచ్చి ఇక్కడి అందాలను చూస్తూ రామప్ప లక్నవరం నక్షత్రశాల మ్యూజియం వేయి స్తంభాల గుడి కిలా వరంగల్ వంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వరంగల్ కు వచ్చేవారు కానీ రోజురోజుకు నక్షత్ర శాల పరిస్థితి చానా అధ్వానంగా తయారైంది శిధిలావస్థకు చేరుకున్నది గత 20 ఏళ్లలో దానిని పట్టించుకునే పరిస్థితిలో ఏ నాయకుడు కూడా పనిచేయకపోవడం విడ్డూరంగా విచారకరంగా మారడం పై నగర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఎంతో ఉన్నత లక్ష్యాలతో అప్పటి పాలకులు, విద్యార్థుల ప్రజల సౌకర్యార్థం సౌర కుటుంబం భూగోళం భౌగోళిక పరిస్థితులు జియో లాజికల్ విషయాలను తెలుసుకునేందుకు వారికి పరిశోధనలో ఉపయోగపడేందుకు కోసమే నక్షత్రశాల ద్వారా ఉన్నత విద్యలో గాని పాఠశాల విద్యలో గాని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలకు సబ్సిడీ ద్వారా విద్యార్థులకు తిలకించేందుకు అవకాశం కల్పించేవారు.

## రాష్ట్రం ఏర్పడ్డాక కనీసం అభివృద్ధికి నోచుకోలేదు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దానిని ఎంతో అభివృద్ధికి తీసుకురావలసినటువంటి పాలకులు ప్రస్తుత నేటి పాలకులు కూడా దానిని విస్మరిస్తున్నారు శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్న నక్షత్రశాలను అభివృద్ధి చేసి విద్యార్థులకు స్థానిక ప్రజలకు భౌగోళిక పరిస్థితులు సౌర మండలం భూమిపై జరుగుతున్న వివిధ రకాల మార్పులను ఎప్పటికప్పుడు వీక్షించేందుకు మంత్రులుగా ఉండి కూడా చేయలేనటువంటి వ్యక్తులు కనీసం ఇప్పటికైనా మేల్కొని నక్షత్రశాల అభివృద్ధికి కృషి చేయాలని నగర ప్రజలు వేడుకుంటున్నారు.

## నర్మ్ లో ఉన్నప్పటికీ

హెరిటేజ్ నగరాల అభివృద్ధిలో భాగంగా నర్మ వంటి పథకాలు ఉన్నప్పటికీ నక్షత్రశాలను వరంగల్ జియాలాజికల్ మ్యూజియంను అభివృద్ధి చేయకపోవడంపై తీవ్ర ఆందోళనకు గురవుతున్న విద్యార్థులు ప్రజలు దానివల్ల ఎన్నో చారిత్రక విషయాలు తెలుసుకొని పూర్వం రోజుల్లో జరిగేటువంటి యుద్ధాలు గాని పూర్వపు రోజుల్లో వారు వాడినటువంటి యంత్రాలు యుద్ధ పరికరాలు నాణ్యాలు చరిత్ర పుటల్లో లిఖించి ఉన్నటువంటి తాళపత్ర గ్రంధాలు రాజుల యొక్క చరిత్ర రాజుల యుద్దనీ నీతి తెలుసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడేదని కానీ శిథిలమైనటువంటి మ్యూజియం మరి దాని ముందు కట్టడాలు ఉండడం వల్ల విద్యార్థులు గాని ప్రజలు అక్కడికి చేరి మ్యూజియాన్ని సందర్శించడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా పాలకులు గుర్తించి మ్యూజికల్ గార్డెన్ నక్షత్రశాల వరంగల్ మ్యూజియం అభివృద్ధి చేసి నగర ప్రజలకు తద్వారా ఉమ్మడి వరంగల్ లో ఉన్నటువంటి వారికే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నవారు కూడా సందర్శన ప్రాంతానికి చేరుకొని వీక్షించేటువంటి అనేక విషయాలు ఇక్కడ ఉన్నాయని మరి గ్రేటర్ వరంగల్ కార్యాలయానికి అనుకొని ఉన్నటువంటి ఈ మూడు సందర్శన ప్రాంతాలను గ్రేటర్ పాలకులు ప్రజాప్రతినిధులు మంత్రులు ఐఏఎస్ అధికారులు దృష్టిలో ఉంచుకొని వీటిని అభివృద్ధి చేసి చారిత్రక కట్టడాలను విస్మరించకుండా వాటిని అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

# అందే విజయ్ కుమార్‌కు గురు బ్రహ్మ అవార్డు



**చేర్యాల జనవరి 7 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం నాగపురి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం ఎలికట్టే ఐలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంగళవారం మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు అందించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 2024 గురుబ్రహ్మ అవార్డు అందుకున్న ఆంగ్ల ఉపాధ్యాయులు అందే విజయకుమార్ ను అభినందిస్తూ విద్యారంగంలో, సామాజిక సేవలో వారు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నిరూపమ, పద్మ, మనోజ్ కుమార్, మాధవి, ప్రకాష్ రెడ్డి, యాదగిరి, స్వర్ణకుమార్,కనక లింగం, రాజేశ్వరి, ఫహీమ సుల్తానా, మరియు శ్రీధర్, ఉమర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఋణమాఫీ భరోసా అమలు చేయాలంటూ టీఆర్ఎస్ ధర్నా



**ఆత్మకూరు ఎస్.. అక్షితన్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయుటలో నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ ప్రభుత్వానికి నిరసనగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈకార్యక్రమం లో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ%శీ% లో రైతుల ను అన్ని విధాలుగా అదుకున్నామని ఏడాది దాటిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు భరోసా, ఋణ మాఫీ ఇవ్వలేదని ఆరోపించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్, సానిపోయిన సుధాకర్, కన్నయ్య, సుందర్, అంజయ్య, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకన్న,తన్నీరు యాదగిరి, కృష్ణారెడ్డి, నాగరాజు, సైదులు, రాముల పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకి గొల్ల కురుమ సమస్యలపై వినతి పత్రం.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

. గొల్ల కురుమ రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ సారథ్యం లో మంగళ వారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచందర్ యాదవ్ కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమ ఆర్థిక అభివృద్ధి కోసం మినీ పాల డైరీలు ఏర్పాటుచేసి యాదవ కార్పొరేషన్ ద్వారా యాదవ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా 20 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో జనాభా ప్రతిపాదికన ప్రకారం సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి జడ్పీ చైర్మన్లు ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు ప్రాధాన్యత కల్పించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది కార్యక్రమంలో శివ ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, కృష్ణ యాదవ్, రవి యాదవ్, రాజేష్, కుమారి, గొల్ల కురుమ సోదరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# టెలికాం అడ్వైజరీ మెంబర్లను సన్మానించిన పరికపల్లి శ్రీను

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో టెలికామ్ అడ్వైజరి మెంబర్లుగా నియమితులైన యాస వేంకటేశ్వర్లు ఉమ్మినేని కృష్ణ షేక్ ఇమామ్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను పుష్పగుచ్ఛాలని తెచ్చి చాలా వాళ్ళతో ఘనంగా సత్కరించారు. వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉటుకూరి రంజిత్ అనంతరెడ్డి వెంకటేష్ నరేష్ ఉపేందర్ కుమార్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, రాజీవ్ గృహకల్ప, గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్, పలు కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కొరకు, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమని కోరుతూ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ని కోరిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జోనల్ కమీషనర్ తో మాట్లాడుతూ..డివిజన్ లోని పలు చోట్ల సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరి కొన్ని చోట్ల చాలా ఏళ్ల క్రితం వేసిన రోడ్లు దెబ్బతినడం సమస్య తీవ్రతరంగా ఉన్నందున ఆయా కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని వివరించారు. అందుకొరకు మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి, నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. వారితో పాటుగా డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ లు ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్ కాట్రేగు సంజీవకు జాతీయ అవార్డు

రామన్నపేట అక్షిత ప్రతినిధి

అంతరించిపోతున్న గిరిజన జాతి లోని బోండా తెగను వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, వారి జీవనశైలి విధానాలపై ఒడిస్సా రాష్ట్రం అక్కడి పరిసర ప్రాంతాలలో ఈనెల 5,6 తేదీలలో నిర్వహించిన వర్క్ షాప్ లో మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సంజీవ పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం హుస్సేన్ ఖాన్ సెవెంత్ నేషనల్ వర్క్ షాప్ ఫోటోగ్రాఫర్ గా సంజీవ కు జాతీయ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా అవార్డు ప్రధాన ఉత్సవంలో సంజీవ మాట్లాడుతూ తాను తీసిన చిత్రాల గురించి వివరిస్తూ తన శ్రేయోభిలాషుల సలహాలను సూచనలు పాటిస్తూ మునుముందు కష్టపడి పనితీరును మెరుగుపరచుకుంటూ ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవంలో హుస్సేన్ ఖాన్ తో పాటు ఎఫ్ ఆర్ బి ఎస్, ఎఫ్ ఐ పి సభ్యులతోపాటు పలు రాష్ట్రాల నుండి వచ్చిన ఫోటోగ్రాఫర్స్, జర్నలిస్టు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


## –ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు యాతాలకుంట టన్నెల్ పూర్తి జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు భూ సేకరణ అటవీభూముల స్థితిగతులు ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంపి వైరస్ .. మార్గదర్శకాలు జారీ

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



చైనాలో మెటాన్యుమోవైరస్ (హెచ్ఎంపివి) శరవేగంగా విస్తోరిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యలు చేపట్టింది. కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా శరవేగంగా నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ప్రజారోగ్యం, కటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డాక్టర్ బీ రవీందర్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క హెచ్ఎంపీవీ కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. దీని బారిన పడకుండా ఉండటానికి పలు సూచనలు ఇచ్చారు. హెచ్ఎంపీవీ మరో రెస్పిరేటరీ వైరస్ అని, చలికాలంలో జలుబు, ఫ్లూ తరహా లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు, వయోధిక వృద్ధులు దీని బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొన్ని సూచనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని కోరారు. చేయాల్సినవి– చేయకూడని వివరాలను ప్రకటనలో పొందుపరిచారు. చేయాల్సినవి తెలుపుతూదగ్గు, తుమ్ముతు న్నప్పుడు నోటికి లేదా ముక్కుకు హ్యాండ్ కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్నుల్ అడ్డు పెట్టుకోవాలి. సబ్బు లేదా అల్కహాల్తో కూడిన శానిటైజర్తో తరచూ చేతులను శుభ్రపర్చుకోవాలిన్నారు. గుంపుగా ఉండే ప్రదేశాలకు వెళ్లకూడదన్నారు. అలాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్లూతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు తో బాధపడుతున్నప్పుడు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదన్నారు. గుంపులో తిరగకూడదన్నారు. చాలినంత మంచినీళ్లు తీసుకోవాలన్నారు. పౌష్టికా హారాన్ని తీసుకోవాలన్నారు. అనారోగ్యం బారిన పడినప్పుడు ఇతరులను కలుసుకోవడాన్ని తగ్గించాల న్నారు. ఇంట్లోనే ఉండాలనిగాలి ధారాళంగా వచ్చేలా చేసుకోవాలన్నారు. కంటి నిండా నిద్రపోవాలన్నారు. చేయకూడనివి విషయాలు తెలుపుతూ ఇతరులకు షేక్ హ్యాండ్స్ ఇవ్వకూడదన్నారు. ఒకసారి వినియోగించిన టిష్యూ పేపర్లు, హ్యాండ్ కర్చీఫ్ మళ్లీ వాడకూడ దన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారితో దూరంగా ఉండాలన్నారు. తరచూ కంటిని నలుపుకోవ డం, ముక్కు, నోటిని చేత్తో తుడుచుకోవడాన్ని మానుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదని పేర్కొన్నారు. డాక్టర్ లను సంప్రదించకుండా సొంతంగా ఎలాంటి మెడిసిన్ వాడకూడదని హెచ్చరికలు చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలపై సారథి బృందం వారి అవగాహన



చేర్యాల జనవరి 7 అక్షిత ప్రతినిధి: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, మంగళవారం చేర్యాల మార్కెట్ చౌరస్తాలో చేర్యాల సీఐ శ్రీను, ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులతో ట్రాఫిక్ రోడ్డు నిబంధనలపై పాటల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రమాదం చిన్నదైనా పెద్దదైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందన్నారు. ఇంట్లో ఇంటి యజమాని రోడ్డు ప్రమాదంలో జరగరానిది ఏదైనా జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణికులు వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు .